సింబా వచ్చేశాడు!

నందమూరి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రోజు రానే వచ్చింది. నట సింహం నందమూరి బాలకృష్ణ వారసుడు మోక్షజ్ఞ గ్రాండ్ ఎంట్రీకి సర్వం సిద్ధమైంది. దీనిపై శుక్రవారం మోక్షజ్ఞ పుట్టిన రోజు సందర్భంగా అధికారిక ప్రకటన వెలువడింది. ఈ సందర్భంగా మూవీ టీం 'సింబా ఈజ్ కమింగ్' అంటూ మోక్షజ్ఞ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో మోక్షజ్ఞ ఫిల్మ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వనున్నాడు. సుధాకర్ చెరుకూరి, బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని సంయుక్త నిర్మాణంలో ఈ చిత్రం భారీ బడ్జెట్‌తో రూపొందనుంది. సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా ఈ ప్యాన్ ఇండియా మూవీని సోషియో ఫాంటసీ బ్యాక్ డ్రాప్, వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్స్ తో తీయబోతున్నారు. హీరోయిన్‌గా కొత్తమ్మాయిని సెట్ చేసే పనిలో ఉన్నారు. వాటికి సంబంధించిన డీటెయిల్స్ బయటికి రాకుండా టీమ్ జాగ్రత్త పడుతోంది. ఇక ఈ ప్రాజెక్టుకి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలు ఫిలిం నగర్ వర్గాల్లో తిరుగుతున్నాయి. ఇందులో బాలయ్య ఒక ప్రత్యేక క్యామియో చేయబోతున్నారట. అది కూడా శ్రీకృష్ణుడి గెటప్ లో క్లైమాక్స్ మొత్తం గూస్ బంప్స్ వచ్చే రేంజ్ లో ఉంటుందని అంటున్నారు. ఇండస్ట్రీ లాంచ్ కోసం బాగా మేకోవర్ చేసుకున్న మోక్షజ్ఞ నటనకు సంబంధించిన శిక్షణ పూర్తి చేసుకున్నాడు. ఎంట్రీ ఆషామాషీగా ఉండకూడదని బాలయ్య ఏళ్ల తరబడి సమయం, ఖర్చు పెట్టారు. ఒక్కసారి పోస్టర్ చూస్తే ఎవ్వరికైనా ఆ విషయం అర్థమవుతుంది. ఒక దశలో ఆదిత్య 999 ద్వారా పరిచయం చేయాలనుకున్నారు కానీ ఎందుకో ఆ నిర్ణయాన్ని మార్చుకున్నారు. అన్ స్టాపబుల్ షూటింగ్ సమయంలో ప్రశాంత్ వర్మ చెప్పిన లైన్ నచ్చడం దగ్గరి నుంచే తన ప్రయాణం బాలయ్యతో మొదలైంది. హనుమాన్ బ్లాక్ బస్టర్ సాధించడం చూశాక నమ్మకం మరింత రెట్టింపయ్యింది. స్టార్ వారసుల లాంచ్ లో రామ్ చరణ్ చిరుత, మహేష్ బాబు రాజకుమారుడు, జూనియర్ ఎన్టీఆర్ నిన్ను చూడాలని, ప్రభాస్ ఈశ్వర్ వగైరాలన్నీ కమర్షియల్ ఫార్ములాతో రూపొందిన మాస్ సినిమాలు. దానికి భిన్నంగా మోక్షజ్ఞ కోసం ఫాంటసీ బ్యాక్ డ్రాప్ ఎంచుకోవడం ఆసక్తిని రేపుతోంది. త్వరలోనే ప్రారంభోత్సవం జరుపుకోనున్న మోక్షజ్ఞ 1 ఓపెనింగ్ అంగరంగవైభవంగా జరగనుంది. ఇక ఫ్యాన్స్ తో పాటు మోక్షజ్ఞకు సినీ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అయితే.. అందులో అతని అన్నలు ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్ విషెస్ ప్రత్యేకంగా నిలిచాయి. వీరిద్దరు తమ్ముడి ఎంట్రీకి విషెస్ చెబుతూ సోషల్ మీడియాలో పోస్టులు తెలిపారు. 'పుట్టిన రోజు శుభాకాంక్షలు మోక్ష. నువ్వు సినిమా ప్రపంచంలోకి ప్రవేశించినందుకు అభినందనలు.. నీ జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించేటప్పుడు తాత గారి ఆశీర్వాదాలతో పాటు అన్ని దైవిక శక్తులు నీపై ఉంటాయి'' అని ఎన్టీఆర్ తన పోస్టులో రాసుకొచ్చారు.. ''టిన్సెల్ టౌన్‌కు మోక్షకు స్వాగతం. తాతగారి ప్రతిష్ఠ నిలబెట్టేంత ఎత్తుకు నువ్వు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా'' అని కల్యాణ్ రామ్ విషెస్ చెప్పారు.

తుంబాడ్ మళ్లీ వస్తోంది!

ఫిల్మ్ ఇండస్ట్రీలో ప్రస్తుతం రీరిలీజ్‌ల హవా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో 2018లో విడుదలై దేశవ్యాప్తంగా సంచలన విజయం సాధించిన 'తుంబాడ్' సినిమా మళ్లీ ప్రేక్షకుల ముందకు రానుంది. చిన్న సినిమాగా విడుదలై బాక్సాఫీసు వద్ద కలెక్షన్ల వర్షం కురిపించిన ఈ సినిమాకు దేశ వ్యాప్తంగా అభిమానులున్నారు. మైథలాజికల్ హారర్ నేపథ్యంలో రాహి అనిల్ బార్వే తెరకెక్కించిన ఈ సినిమాలో సోహమ్ షా కీలక పాత్రలో నటించారు. ఇందులో అత్యాశ మనిషిని ఎంతటికైనా దిగజారుస్తుందనే విషయాన్ని కళ్లకు కట్టినట్లు చూపించి ఆడియెన్స్‌కు విజువల్ ట్రీట్ ఇచ్చారు. ఈ నెల 13న తుంబాడ్ థియేటర్లలో రిలీజ్ అవుతున్న సందర్భంగా మూవీ టీం ట్రైలర్ విడుదల చేసింది. ఫిల్మ్ ఇండస్ట్రీలో ప్రస్తుతం రీరిలీజ్‌ల హవా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో 2018లో విడుదలై దేశవ్యాప్తంగా సంచలన విజయం సాధించిన 'తుంబాడ్' సినిమా మళ్లీ ప్రేక్షకుల ముందకు రానుంది. చిన్న సినిమాగా విడుదలై బాక్సాఫీసు వద్ద కలెక్షన్ల వర్షం కురిపించిన ఈ సినిమాకు దేశ వ్యాప్తంగా అభిమానులున్నారు. మైథలాజికల్ హారర్ నేపథ్యంలో రాహి అనిల్ బార్వే తెరకెక్కించిన ఈ సినిమాలో సోహమ్ షా కీలక పాత్రలో నటించారు. ఇందులో అత్యాశ మనిషిని ఎంతటికైనా దిగజారుస్తుందనే విషయాన్ని కళ్లకు కట్టినట్లు చూపించి ఆడియెన్స్‌కు విజువల్ ట్రీట్ ఇచ్చారు. ఈ నెల 13న తుంబాడ్ థియేటర్లలో రిలీజ్ అవుతున్న సందర్భంగా మూవీ టీం ట్రైలర్ విడుదల చేసింది.

గోట్.. కళ్లు చెదిరే కలెక్షన్స్!

సౌత్ ఇండియన్ సినిమాలో స్టార్ హీరోల్లో టాప్ లిస్టులో ఉండే వ్యక్తుల్లో విజయ్ దళపతి ఒకరు. హిట్ , ఫ్లాప్స్‌తో సంబంధం లేకుండా ఈ హీరో మాస్ ఇమేజ్‌తో దూసుకెళ్తున్నాడు. విజయ్ సినిమా కోసం లక్షలాది మంది అభిమానులు ఎదురుచూస్తూ ఉంటారు. తమిళనాడులో విజయ్ భారీ కటౌట్లతో థియేటర్లను నింపేస్తారు. తాజాగా ఆయన నటించిన గోట్ చిత్రం విడుదలై మొదటి రోజే రికార్డు స్థాయిలో కలెక్షన్లను రాబట్టింది. దళపతి ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్'.ఈ సినిమాకు వెంకట్ ప్రభు దర్శకత్వం వహించగా.. ప్రశాంత్, వైభవ్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక పాత్రల్లో నటించారు. సెప్టెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం విడుదలైంది. విజయ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తుండటంతో ఇదే విజయ్ లాస్ట్ మూవీ అని ప్రచారం జరగడంతో అభిమానులతో పాటు మూవీ లవర్స్ థియేటర్లకి పోటెత్తారు. అయితే ఫస్ట్ షో నుంచే తమిళంలో సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది గోట్ .మొదటిరోజు ప్రపంచవ్యాప్తంగా రికార్డు కలెక్షన్లు సాధించింది. కేవలం అడ్వాన్స్ రూపంలోనే హాఫ్ సెంచరీ మార్క్ టచ్ చేసిన ఈ చిత్రం తొలి రోజు ప్రపంచ వ్యాప్తంగా కలిపి రూ.126 కోట్ల వసూళ్లను రాబట్టింది. దీంతో రజనీకాంత్ తర్వాత తొలి రోజు వంద కోట్లు కొల్లగొట్టిన హీరోగా విజయ్ మరోసారి రికార్డు సృష్టించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు కబాలీ, రోబో 2తో పాటు లియో సినిమాల మీదా ఉంది. ఈ సినిమా జోరు చూస్తుంటే ఫస్ట్ వీకెండ్‌లోపే బ్రేక్ ఈవెన్ కంప్లీట్ చేసుకుని లాభాల పట్టనున్నట్లు కనిపిస్తుంది దాదాపు 30 మంది స్టార్లతో తెరకెక్కిన ఈ చిత్రం విజయ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు రాబట్టే చిత్రంగా నిలుస్తుందనే టాక్ వినిపిస్తోంది. మరి ప్రేక్షకులు ఏం చేస్తారో కొద్ది రోజులు వెయిట్ చేసి చూడాల్సిందే!

తండ్రైన హీరో నితిన్

యంగ్ హీరో నితిన్ తన ఫ్యాన్స్‌తో గుడ్ న్యూస్ పంచుకున్నారు. తను తండ్రి అయినట్లుగా సోషల్ మీడియాలో వెల్లడించారు. నితిన్ భార్య షాలిని పండంటి బాబుకు జన్మనిచ్చారు. చిన్నారి చెయ్యి ఫొటోను పోస్ట్ చేసిన నితిన్ 'మా ఫ్యామిలీ న్యూ స్టార్‌కు ఆహ్వానం' అని క్యాప్షన్ పెట్టారు. సినీ ప్రముఖులు సమంత, వెంకీ అట్లూరితో పాటు పలువురు సెలబ్రెటీలు, ఫ్యాన్స్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. నితిన్, షాలిని 2020లో వివాహం చేసుకున్నారు.

చిన్న హీరోయిన్ పెద్ద మనసు

ఆమేమీ పెద్ద స్టార్ హీరోయిన్ కాదు.. కోట్లకు కోట్లు రెమ్యునరేషన్ తీసుకోవడం లేదు.. కానీ ప్రజల కష్టాన్ని చూసి చలించింది. ఆపదలో ఉన్న వారికి తనవంతుగా ఆర్థిక సాయాన్ని అందించింది. నెటిజన్ల నుంచి ప్రశంసలు అందుకుంటోంది. ఆమే.. అనన్య నాగళ్ల. పేరుకు చిన్న హీరోయిన్.. కానీ మనసు మాత్రం ఎంతో గొప్పది. తెలుగు రాష్ట్రాలను వరదలు అతలాకుతలం చేసిన సంగతి తెలిసిందే. ఈ యంగ్ హీరోయిన్ తనవంతుగా సాయం ప్రకటించింది. ఏపీకి రూ.2.5 లక్షలు, తెలంగాణకు రూ.2.5 లక్షలు ఇస్తున్నట్టు అనన్య తన సోషల్ మీడియా అకౌంట్ లో పోస్ట్ చేసింది. సినీ పరిశ్రమ నుంచి హీరోయిన్లలో విరాళం ఇచ్చింది అనన్య ఒక్కరే కావడం గమనార్హం. ప్రజలు ఇంత కష్టాల్లో ఉంటే విరాళాలు అందించేందుకు ఒక్క హీరోయిన్ కూడా ముందుకు రాకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. ఈ నేపథ్యంలో ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఆమె ప్రకటించింది చిన్నమొత్తమే కావొచ్చు కానీ, ఆమెది పెద్ద మనసు అంటూ ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు. అనన్య నాగళ్ల ఏపీకి విరాళం ఇవ్వడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం స్పందించారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సహాయ కార్యక్రమాలకు మీ చేయూత బలాన్నిస్తుందంటూ అంటూ పవన్ కల్యాణ్ తరపున డిప్యూటీ సీఎం కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. దీనికి అనన్య బదులిస్తూ.. థాంక్యూ సో మచ్ సర్.. మీరు నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం అని ట్వీట్ చేసింది. తెలుగు చిత్ర పరిశ్రమ మీద ఆధారపడి కోట్లకు కోట్లు రెమ్యునరేషన్ తీసుకునే హీరోయిన్లు ఈ అమ్మాయిని నేర్చుకోవాలని నెటిజన్లు అంటున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999